పరాశరముని విరచిత

# కృషి పరాశరము

(వ్యవసాయ విషయక జ్యోతిష గ్రంథము)



అనుబంధము :

గర్గముని విరచిత

## గర్గమనోరమ

జ్యోతిషవిశారద - వాస్తు సమ్రాట్

డా॥ ముదుండి విశ్వనాథరాజు

శ్రీపరాశర మహాముని విరచిత

# కృషిపరాశరము

(కృషి విషయక ప్రామాణిక జ్యోతిషశాస్త్రము )


వ్యాఖ్యానము

జ్యోతిష విశారద, వాస్తు సమ్రాట్

**డా. ఎం. విశ్వనాథ రాజు**

భాషాప్రవీణ

ఎం.ఏ. తెలుగు,హింది,సంస్కృతం,జ్యోతిషం(గోల్డ్‌మెడలిస్ట్)



ప్రకాశకులు

**శ్రీ సాయి వాస్తు పబ్లికేషన్స్**

హైదరాబాదు - 500052

ఫోన్ : 9440945403, *040-24017595*

Sri Parasaramuni Virachita
Krushi parasaramu
Translated by Dr. M. Viswanatha Raju
Sri Sai Vastu Publications

**First Edition - 1000 copies**
May : 2016
Price : 60/-

Books available at
**Dr. M. V. Raju**
*H.No. 6-3-120/6, N.P.A. Colony*
*Near Mahesh Vidya Bhavan School*
*Sivarampally, Hyderabad - 500052*
*Ph : 9440945403, 040-24017595*

ఈ గ్రంథ ముద్రణలో సహకరించిన ప్రియమిత్రులు
శ్రీ పి. గోపాలరాజు, శ్రీ ఏ. సత్యనారాయణరాజులకు
కృతజ్ఞతాపూర్వకాభినందనలు – డా. ఎం. వి. రాజు

**D.T. P:** Sri Vagdevi Grafics.Hyderabad, **Ph No :** 9490025154

***All Visalandra Bookshops Ph : 0866 - 2430302***
***All Branches of Nava chetana Publishing House***
*ph: 040 - 24602946*
***Sri Gopal Publications,*** *Hyderabad - 027.Ph : 24658101*
***Telugu Book House,*** *Hyd - 27, Ph No: 9247446497*
***Gandhi Book House,*** *Hyderabad, Ph : 9490004261*

# ముందుమాట

కృషి పరాశరమను ఈ గ్రంథములో పరాశరముని వ్యవసాయమునకు సంబంధించిన ప్రధాన విషయాలను జ్యోతిషశాస్త్రపరముగా వివరించుట జరిగినది. భారతదేశము వ్యవసాయక దేశము. ఈ ఖండములో జీవించు ప్రజలకు వ్యవసాయమే ప్రధానవృత్తి, కావున ఏసమయములో ఏవిధముగా విత్తనములు నాటవలెను ఏవిధముగా వ్యవసాయ కార్యములు నిర్వహించిన రైతులకు ప్రయోజనము కలుగునను విషయములతివిపులముగా ఈ గ్రంథములో తెలియజేయబడినవి.

కృషి ప్రాధాన్యము వివిధ మాసములలో కురియు వర్షజ్ఞానము, వాహన విధానము,హలసామగ్రి, బీజస్థాపనము,బీజవపనము,బీజా రోపణము, ధాన్యవ్యాధి ఖండనమంత్రము, ఆఢకలక్షణము, ధాన్య స్థాపనము మున్నగు వ్యవసాయ సంబంధ ప్రముఖ విషయములను ఈగ్రంథములో పరాశరుడు అతి విపులముగా వివరించెను.

ఈ గ్రంథము పఠించిన పాఠకులకు వ్యవసాయదారులకు జ్యోతిష పండితులకు వ్యవసాయ విషయములు వివరముగా గ్రహించుటకవకాశము కలుగును.

చౌకంబా పుస్తక ప్రకాశకుల కృషిపరాశర గ్రంథమునాధారముగా చేసికొని తెలుగుభాషలో సరళముగా ఈ గ్రంథమునకనువాదము చేయుట జరిగినది. అనుబంధములో జ్యోతిషశాస్త్రములో పరిచయములేని వ్యవసాయదారులకుప యోగపడునట్లుగా ముఖ్యమైన జ్యోతిష విషయములు తెలియ జేయుట జరిగినది.

గర్గముని విరచిత గర్గమనోరమ గ్రంథము దీనికి అనుబంధముగా చేర్చుట జరిగినది. గర్గముని నామము అష్టాదశ జ్యోతిషశాస్త్ర ప్రవర్తకులలో ప్రముఖముగా కనపడును. ఇతనిద్వారా రచింపబడిన లఘుగ్రంథము గర్గమనోరమ అను ప్రశ్న శాస్త్రగ్రంథము. చిన్నదైనప్పటికి బిందువులో మహాసింధువును నిలిపినట్లుగా అనంతమైన అమూల్య విషయములను ఈ గ్రంథములో తెలియజేసెను. ఈ గ్రంథ సహాయముతో ఫలాదేశము తెలియజేయు దైవజ్ఞులు ప్రశ్నించిన వెంటనే ప్రశ్నకర్త భూత,వర్తమాన,భవిష్య విషయములను సమాధాన పూర్వకముగా తెలియజేయవచ్చును.

ఈ గ్రంథముల పఠనము వలన పాఠకులకు స్వల్ప ప్రయోజనము చేకూరినను నాకృషి సఫలమైనదని భావింతును.

ఇంతముందు నాచే రచింపబడిన గ్రంథముల వలనే వీటిని కూడ ఆసక్తిగల పాఠకులు, పండితులు వ్యవసాయదారులు ఆదరింతురని తలంతును. గ్రంథాను వాదములో,గ్రంథ ముద్రణములో దోషములు కనపడిన సహృదయులైన పండితులు తెలియజేయగలరని మలిముద్రణలో సరిజేయ గలవాడనని తెలియ జేయుచున్నాను.

**బుధజన విధేయుడు**

**డా. ఎం. విశ్వనాథ రాజు**

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | కృషి మహత్వము | 1 |
| 2. | రాజానయనము | 2 |
| 3. | మేఘానయనము | 4 |
| 4. | జలాఢక నిర్ణయము | 5 |
| 5. | పౌషవృష్టి జ్ఞానము | 5 |
| 6. | మాఘవృష్టి జ్ఞనము | 7 |
| 7. | ఫాల్గుణవృష్టి జ్ఞానము | 8 |
| 8. | చైత్రవృష్టి జ్ఞానము | 8 |
| 9 | వైశాఖవృష్టి జ్ఞానము | 9 |
| 10. | జ్యేష్ఠవృష్టి జ్ఞానము | 10 |
| 11. | ఆషాఢవృష్టి జ్ఞానము | 11 |
| 12. | శ్రావణవృష్టి జ్ఞానము | 11 |
| 13. | సద్యోవృష్టి జ్ఞానము | 12 |
| 14. | గ్రహసంచారే వృష్టిజ్ఞానము | 13 |
| 15. | అనావృష్టి లక్షణము | 13 |
| 16. | కృష్యవేక్షణము | 14 |
| 17. | వాహన విధానము | 15 |
| 18. | గోపర్వ కథనము | 17 |
| 19. | గోయాత్రా ప్రవేశము | 17 |
| 20. | గోమయ కూటోద్ధారము | 18 |
| 21. | హలసామగ్రి కథనము | 18 |
| 22. | హలప్రసారణము | 20 |
| 23. | భీజ స్థాపనవిధి | 24 |
| 24. | భీజవపన విధి | 26 |
| 25. | మయికా దానము | 28 |
| 26. | రోపణవిధి | 28 |
| 27. | ధాన్య కుట్టన విధి | 28 |
| 28. | ధాన్య నిస్తృతీ కరణము | 29 |
| 29. | భాద్రజల మోక్షణము | 30 |
| 30. | ధాన్యవ్యాది ఖండన మంత్రము | 30 |
| 31. | జల రక్షణము | 31 |
| 32. | మార్గేముష్టి గ్రహణము | 32 |
| 33. | మార్గమేధిరోపణము | 33 |
| 34. | ఆఢక లక్షణము | 36 |
| 35. | ధాన్యస్థాపనము | 37 |
| 36. | అనుబంధము | 38 |
| | గర్గమనోరమ (ప్రశ్నశాస్త్రము) | |



# కృషిపరాశరము

## 1. కృషి మహత్వము

**ప్రజాపతిం నమస్కృత్య కృషికర్మ వివేచనమ్**
**కృషకాణాం హితార్థయ బ్రూతే ఋషిపరాశర: 1**

పరాశరఋషి ప్రజాపతియైన బ్రహ్మకు నమస్కరించి వ్యసాయదారులకు పయోగ పడు కృషికర్మ విశేషములను తెలియజేయుచున్నాడు.

**చతుర్వేదాన్తగో (చతుర్వేదోఽపి) విప్ర: శాస్త్రవాదీ విచక్షణ:**
**అలక్ష్మ్యా గృహ్యతే (యుజ్యతే) సోఽపి ప్రార్థనాలాఘవాన్విత: 2**

నాలుగు వేదములను చదివినవాడు,శాస్త్రములు తెలిసినవాడు,మేధావియైన బ్రాహ్మణుడు కూడ కృషికర్మ (వ్యవసాయము చేయుట)ను తెలియకున్న దరిద్రము ననుభవించును.

**ఏకయా చ పున: కృష్యా ప్రార్థకో నైవ జాయతే**
**కృష్యన్వితో హి లోకేఽస్మిన్ భూయాదేకశ్చ భూపతి: 3**

వ్యవసాయము చేయువ్యక్తి ఎవరి ముందు చేయి చాచవలసిన అవసర ముండదు. లోకములో వ్యవసాయము చేయువ్యక్తి రాజుతో సమానమైనవాడు.

**సువర్ణరౌప్య (రూప్య) మాణిక్యవసనైరపి పూరితా:**
**తథాపి ప్రార్థయన్త్యేవ కృషకాన్ భక్తతృష్ణయా 4**

బంగారము,వెండి,రత్నములు,వస్త్రములు పరిపూర్ణముగానున్నప్పటికి ఖాద్య పదార్థముల కొరకు ప్రజలు వ్యవసాయదారులనాశ్రయించెదరు.

**కణ్ఠే కర్ణే చ హస్తే చ సువర్ణం విద్యతే యది**
**ఉపవాసస్తథాపి స్యాదన్నాభావేన దేహినామ్ 5**

శరీరములోని మెడ,కంఠము,చెవి,హస్తములకు బంగారు ఆభరణములు ధరించి నప్పటికి తినుటకు అన్నము లేని యెడల ఉపవాసము చేయవలసిన పరిస్థితి ఏర్పడును.బంగారు ఆభరణములు లేకున్న వ్యక్తి జీవనము చేయ వచ్చును. కాని భోజనము చేయకుండ జీవించలేదు.

**అన్నం ప్రాణా బలం చాన్నమన్నం సర్వార్థసాధనమ్ (సాధకం)**
**దేవాసుర మనుష్యాశ్చ సర్వే చాన్నోపజీవిన: 6**

అన్నమే ప్రాణము. అన్నమేబలము. అన్నికార్యములు చేయుటకు సాధనమైనది అన్నము. దేవతలు, రాక్షసులు, మనుష్యులందరు అన్నముతోనే జీవించెదరు.

**అన్నం హి ధాన్యసంజాతం ధాన్యం కృష్యావినా న చ**
**తస్మాత్ సర్వం పరిత్యజ్య కృషిం యత్నేనకారయేత్ 7**

ధాన్యమునుండి అన్నము తయారగును. ధాన్యము వ్యవసాయము చేయకున్న ఉత్పన్నము కాదు. అందువలన అన్నింటిని వదిలి కృషి (వ్యవసాయము) తప్పక చేయవలెను.

**కృషిర్ధన్యా కృషిర్మేధ్యా జన్తూనాం జీవనం కృషి:**
**హింసాది దోషయుక్తోఽపి ముచ్యతేఽతిథి పూజనాత్ 8**

వ్యవసాయము చేసిన వ్యక్తి ధన్యుడగును. కృషికర్మ పవిత్రమైనది. కృషికర్మ హింసతో కూడినదైనప్పటికి అన్నము ద్వారా అతిథులను ఆదరించుట వలన కృషికి సంబంధించిన హింసాదోషము తొలగిపోవును.

**తేనార్చితం జగత్ సర్వమతిథిర్యేన పూజిత:**
**అర్చితాస్తేన దేవాశ్చ స ఏవ పురుషోత్తమ: 9**

అతిథిని పూజించినవారు, సంపూర్ణ జగత్తును పూజించిన వారగుదురు. దేవతలకు పూజచేసినప్పటికి అతిథిపూజ చేసిన వ్యక్తి పురుషోత్తముడగును.

**వృష్టిమూలా కృషి: సర్వా వృష్టిమూలం (కృషిమూల) చ జీవనమ్**
**తస్మాదాదౌ ప్రయత్నేన వృష్టిజ్ఞానం సమాచరేత్ 10**

అన్నివిధములైన వ్యవసాయమునకు వర్షము మూలమైనది. అందువలన మొట్ట మొదట వర్షము పొందు విధానమును తెలిసికొనవలెను.

**అతో వత్సరరాజానం మన్త్రిణం మేఘమేవ చ**
**ఆఢకం సలిలస్యాపి వృష్టిజ్ఞానాయ శోధయేత్ 11**

అందు వలన వర్షమునకు రాజు,మంత్రి,మేఘము జలము, ఆఢకము (ధాన్యపు కొలత)మున్నగు వాటిని తెలిసికొనుటకు ప్రయత్నించవలెను.

## 2. రాజానయనము

**వర్షపురాజు జ్ఞానము :**

**శాకం (శాకంతు) త్రిగుణితం కృత్వా ద్వియుతం మునినా హరేత్**
**భాగశిష్టో నృపోజ్ఞేయో నృపాన్మన్త్రీ చతుర్థక: 12**

శక సంవత్సరమును మూడుతో గుణించగా వచ్చిన అంకమునకు 2 కలిపి ఏడుతో భాగించవలెను. వచ్చిన శేషము ఆవర్షమునకు రాజగును. రోజులో నాల్గవ భాగము మంత్రి యగును.

**చిత్తలార్కే నృపే వృష్టిర్వృష్టిరుగ్రా నిశాపతౌ**
**వృష్టిర్మన్దా సదా భౌమే చన్ద్రజే వృష్టిరుత్తమా 13**

సూర్యుడు రాజైన సామాన్యవృష్టి(వర్షము) కలుగును. చంద్రుడు రాజైన అధికవర్షము కురియును.కుజుడు రాజైన మందవృష్టి కలుగును.బుధుడు రాజైన ఉత్తమవర్షము కలుగును.

**గురౌచ శోధనా వృష్టిర్భార్గవే వృష్టిరుత్తమా**
**పృథివీ ధూలిసమ్పూర్ణా వృష్టిహీనా శనౌ భవేత్ 14**

గురువు రాజైన మంచివర్షము కురియును. శక్రుడు రాజైన ఉత్తమవర్షము కురియును. శని రాజైన భుమి ధూళితో నిండి పోవును. వర్షము కురవదు.

**చక్షూరోగో జ్వరాదిష్టం సర్వోపద్రవ ఏవ చ**
**మన్దా వృష్టి: సదా వాతో యత్రాబ్దే భాస్కరో నృప: 15**

సూర్యుడు రాజైన సంవత్సరములో ప్రజలకు నేత్రరోగము, జ్వరము, అనేక విధములైన ఉపద్రవములు కలుగును.ఎల్లప్పుడు తుపానులు వచ్చును. వర్షము తక్కువగా కురియును.

**యస్మిన్ సంవత్సరే చైవ చన్ద్రో రాజా భవేత్ ధ్రువమ్**
**కుర్యాత్ శస్యాన్వితాం పృథ్వీ నైరుజ్యం చాపి మానవే 16**

చంద్రుడు రాజైన సంవత్సరములో భూమి పంటలతో సమృద్ధిగానుండును. ప్రజలు రోగములు లేకుండ జీవించెదరు.

**శస్యహానిర్భవేత్తత్ర నిత్యం రోగశ్చ మానవే**
**యస్మిన్నబ్దే కుజే రాజా శస్యసూన్యా చ మేదినీ 17**

కుజుడు రాజైన సంవత్సరములో పంటలకు నష్టము కలుగును. ప్రజలు సంవత్సరము పొడవున రోగములతో బాధింపబడుదురు, పంటలు పండవు.

**నైరుజ్యం సుప్రచారశ్చ సుభిక్షం క్షితిమణ్డలే**
**యత్రాబ్దే చన్ద్రజో రాజా సర్వశస్యా చ మేదినీ 18**

బుధుడు రాజైన సంవత్సరములో వర్షము కురిసి భూమి సుభిక్షమగును. ప్రజలు రోగరహితులగుదురు.యాత్రలు చేయుటకు అనుకూలముగా నుండును. భూమి అన్ని విధములైన పంటలతో పరిపూర్ణముగా నుండును.

**ధర్మస్థితిర్మన: స్థైర్యం వృష్టికారణముత్తమమ్**
**యస్మిన్నబ్దే గురూ(విధు:) రాజా సర్వా వసువతీ మహీ 19**

గురువు రాజైన సంవత్సరములో ధర్మము స్థిరముగానుండును, ప్రజలందరు ధర్మ మార్గమున ప్రవర్తింతురు.వారిమనసులు శాంతితో నిండియుండును. భూమిపై ఉత్తమ వర్షము కురిసి ధనధాన్య సమృద్ధి కలిగియుండును.

**నృపానాం వర్ధనం నిత్యం ధనధాన్యాదికం ఫలమ్**

**రాజాదైత్యగురు: కుర్యాత్ సర్వశస్యం రసాతలమ్ 20**

శుక్రుడురాజైన సంవత్సరములో రాజులు వృద్ధి కలిగియుందురు. భూమిపై అన్ని విధము లైన పంటలు పరిపూర్ణముగాపండును. ప్రజలు ధనధాన్యములతో సుఖమును పొందెదరు.

**సంగ్రామో వాత వృష్టిశ్చ రోగోపద్రవ ఏవచ**
**మన్దవృష్టి: సదావాతో నృపే సంవత్సరే శనౌ (శని:) 21**

శని రాజైన సంవత్సరములో యుద్ధము కలుగును. తుపానుతో పాటు కొద్దిగా వర్షము కురియును. ప్రజలలో రోగములధికమగును. అనేక విధములైన కష్టములు కలుగును.

**యథావృష్టిఫలం ప్రోక్తం వత్సరగ్రహభూపతౌ**
**తద్వత్ వృష్టిఫలం జ్ఞేయం విజ్ఞైర్వత్సరమన్త్రిణి 22**

సంవత్సరములో సూర్యాది గ్రహములు రాజులైనపుడు పైనతెల్పిన ఫలితములు ఏవిధముగా కలుగునో అవే ఫలితములు ఆగ్రహములు మంత్రు లైనపుడు కూడ కలుగునని విద్వాంసులు గ్రహించవలెను.

## 3. మేఘానయనము

**మేఘ వివరణము :**

**శకాబ్దం (సాకం) వహ్నిసంయుక్తం వేదభాగ సమాహృతమ్**
**శేషం మేఘం విజానీయాదావర్తాది యథాక్రమమ్ 23**

శకసంవత్సర అంకములో మూడును కలిపిన వచ్చిన దానిని నాలుగుతో భాగించ వలెను. శేషము వచ్చిన అంకములద్వారా ఆవర్తాది మేఘముల క్రమమును తెలిసికొన వలెను.

**ఆవర్తశ్చైవ సంవర్త: పుష్కరోద్రోణ ఏవచ**
**చత్వారోజలదా: ప్రోక్తా (ఏతే) ఆవర్తాది యథాక్రమమ్ 24**

ఆవర్తము, సంవర్తము, పుష్కరము, ద్రోణము - ఈనాలుగు విధములైన మేఘములు క్రమముగానగునని తెలుపబడెను.

**ఏకదేశేన చావర్త: సంవర్త: సర్వతోజలమ్**
**పుష్కరే దుష్కరం వారి ద్రోణే బహుజలామహీ 25**

ఆవర్తమేఘము వలన భూమిపై ఒకభాగములో వర్షము కురియును. తక్కువగా వర్షము కురియును. సంవర్త మేఘము వలన భుమిపై అన్ని భాగములలో వర్షము కురియును. పుష్కరమేఘము వలన చాల తక్కువ వర్షము కురియును. ద్రోణమేఘము వలన భూమిపై అత్యధిక వర్షము కురియును.

## 4. జలాఢక నిర్ణయము

**శతయోజన విస్తీర్ణం భవేన్మానం త్రింశద్యోజనముచ్ఛ్రితమ్**
**ఆఢకస్య భవేన్మానం మినిభి: పరికీర్తితమ్ 26**

వందయోజనముల (నాలుగు వందల కోసములు) పొడవు 30 యోజనముల (120 కోసములు) వెడల్పు కలిగి వర్షము కురిసిన అది ఆఢకమానమగునని మునులు తెలిపిరి.

**యుగ్మాజగోమత్స్యగతే శశాఙ్కే**
**రవిర్యదా కర్కటకం ప్రయాతి**
**జలం శతాఢం హరికార్ముకేఽర్ధం**
**వదన్తి కన్యామృగయోరశీతిమ్ 27**

సూర్యుడు కర్కాటరాశిలో నున్నప్పుడు చంద్రుడు మేష వృషభ మీనరాశు లలో నున్నవంద ఆఢకముల వర్షము కురియును.సూర్యుడు ధనూరాశిలో నున్నప్పుడు సగము వర్షము అనగా యాబది ఆఢకముల వర్షము కురియును. సూర్యుడు కన్య లేక మకరరాశిలో నున్నప్పుడు80ఆఢకములవర్షము కురియును.

**కులీర కుమ్భాలి తులాభిధానే (ధానై:)**
**జలాఢకం సణ్ణవతిం వదన్తి**
**అనేన మానేన తు వత్సరస్య**
**నిరూప్య నీరం (సర్వం) కృషికర్మకార్యమ్ 28**

సూర్యుడు కర్కాటక కుంభ వృశ్చిక తులారాశులలోనున్నప్పుడు 96 ఆఢకముల వర్షము కురియునని జలవిజ్ఞానము తెలిసినవారు తెల్పెదరు. సంవత్సరములో కురియు ఈ వర్ష పరిమాణమును తెలిసికొని వ్యవసాయము చేయవలెను.

**సముద్రే దశభాగాంశ్చ షడ్భాగానపి పర్వతే**
**పృథ్వీవ్యాం చతురో భాగాన్ సదావర్షతి వాసవ: 29**

ఇంద్రుడు వర్షాది దేవత అతడు సంపూర్ణజలములో సముద్రముపై పదిభాగముల వర్షము,పర్వతముపై ఆరుభాగముల వర్షము, భుమిపై నాలుగు భాగముల వర్షమును కురిపించును.

## 5. పౌషవృష్టి జ్ఞానము

**పుష్యమాసములో వర్షజ్ఞానము :**

**సార్ధం దినద్వయం మానం కృత్వా పౌషాదినా (పౌషస్యాదినా) బుధ:**
**గణయేన్మాసకీం వృష్టిమవృష్టిం వానిలక్రమాత్ 30**

బుద్ధిమంతుడైన వ్యక్తి పుష్యమాసములో రెండున్నర దినములను ఒకకొలతగా చేసికొని ఆసమయములో చలించు గాలిననుసరించి వర్షపాతమును లెక్కించవలెను.

**సౌమ్యవారుణయోర్వృష్టిరవృష్టి: పూర్వయామ్యయో:**

**నిర్వాతే (నివాతే) వృష్టిహాని:స్యాత్ సంకులే సంకులం జలమ్ 31**

గాలి ఉత్తర పశ్చిమదిశలవైపుకు వీచిన వర్షము వచ్చుసూచన కనపడును. పూర్వలేక దక్షిణ దిశలవైపుకి గాలివీచిన వర్షము కురవకుండ ఉండుటకు సంకేతక మగును.గాలి ఏవైపుకి వీచని యెడల వర్షము కురవదు. ఆగుతూ గాలివీచిన వర్షము కూడ అదే విధముగా కురియును.

**ఏకైకం పఞ్చదణ్డేన మాసస్య దివసోమత:**
**పూర్వార్థే వాసరీ వృష్టిరుత్తరార్థే చ నైశికీ 32**

ఐదుదండములను (ఘడియలు) ఒకకొలతగా భావించి మాసములో ఒక రోజుతో సమానముగా భావించవలెను.దీనికి పూర్వార్ధములో గాలివీచిన పగలు వర్షముకురియును.ఉత్తరార్ధములో గాలివీచిన రాత్రియందు వర్షము కురియును.

**దత్వా దణ్డే పతాకాం (పతాకాసు) తు వాతస్యానుక్రమేణ చ**
**విజ్ఞేయా (ఏషాతు) మాసికీవృష్టి: కృత్వా యత్నమహర్నిశమ్ 33**

ఒకపొడవైన దండమును తీసికొని దానిపైభాగములో పతాకమును బంధించి గాలివీచు దిశను రాత్రి పగలు పరీక్షించవలెను.దానిననుసరించి మాసములో కురియు వర్షమును తెలిసికొనవలెను.

**ధూలీభిరేవ ధవలీ (ధరణీ) కృతమన్తరిక్షం**
**విద్యుచ్ఛటాచ్ఛురిత ( చకిత) వారుణదిగ్విభాగమ్**
**పౌషే యదా భవతి మాసి సితే చ పక్షే**
**తోయేన తత్ర (శస్య) సకలా ప్లవతే ధరిత్రీ 34**

పుష్యమాసములో ఆకాశములో ధూళి తెల్లగానున్న, పశ్చిమదిశలో మెరుపు మెరిసిన భూమి అధికజలముతో నిండును. అధికముగా వర్షము కురియును.

**పౌషేమాసి యదావృష్టి: కుజ్ఝటిర్వా యదాభవేత్**
**తదాదౌ సప్తమే మాసి వారిపూర్ణా భవేన్మహీ 35**

పుష్యమాసములో వర్షము కురిసిన మంచుపడిన దానికి ఏడుమాసముల తర్వాత భూమిజలముతో పరిపూర్ణముగా నిండునని తెలిసికొనవలెను.

**యదాపౌషే సితే పక్షే నభో మేఘావృతం భవేత్**
**తోయావృతా ధరిత్రీ చ భవేత్ సంవత్సరే తదా 36**

పుష్యమాసపు శుక్లపక్షములో ఆకాశము మబ్బులతో నుండియున్న ఆసంవత్సరము భూమి సంపూర్ణముగా వర్షముతో నిండును.

**మీనవృశ్చికయోర్మధ్యే యదివర్షతి వాసవ:**
**తదాదౌ సప్తమే మాసి తత్తిథౌ ప్లవతేమహీ 37**

చంద్రుడు మీన వృశ్చికములలో నున్న దానికి ఏడవ మాసములో అదే తిథిలో భూమిపై అత్యధిక వర్షము కురియును. వర్షపు జలము వరదగామారును.

## 6. మాఘవృష్టి జ్ఞానము

**మాఘమాసములో వర్షజ్ఞానము :**

**మాఘస్య సితసప్తమ్యాం వృష్టిర్వా మేఘదర్శనమ్**
**తదా సంవత్సరో ధన్య: సర్వశస్య ఫలప్రద: 38**

మాఘమాసములో శుక్లపక్ష సప్తమిలో వర్షము కురిసిన మబ్బులు కనపడిన ఆసంవత్సరము ధన్యమైనదగును. అన్ని విధములైన పంటలు పండుటకనుకూలముగా నుండును.

**మాఘే బహులసప్తమ్యాం తథైవ ఫాల్గునస్య చ**
**చైత్రే శుక్ల తృతీయాం వైశాఖే ప్రథమేఽహని 39**
**ఏతాసు చణ్డవాతో వా తడిద్వృష్టిరథాపి వా**
**తదా స్యాచ్ఛోభనా ప్రావృడ్ భవేత్ శస్యవతీ మహీ 40**

మాఘమాసపు కృష్ణపక్ష సప్తమి, ఫాల్గుణ మాసములో చైత్రశుక్లపక్ష తదియ, వైశాఖ మాసములో పాద్యమిలో అధికవేగముగా గాలివీచిన, మెరుపులు మెరిసిన ఆసంవత్సరములో ఉత్తమమైన వర్షము కురియును. పంటలు భాగుగా పండును.

**సప్తమ్యాం స్వాతియోగే యదిపతతి జలం మాఘపక్షేఽన్ధకారే**
**వాయుర్వా చణ్డవేగ: సజలజలధరో గర్జితో వాసవో (వాసరే) వా**
**విద్యున్మాలాకృతం వా యదిభవతి నభో నష్టచన్ద్రార్కతారం**
**తావద్వర్షన్తి మేఘాధరణి తల(తతే)గతా యావదా కార్తికాన్తమ్ 41**

మాఘమాసపు కృష్ణపక్ష సప్తమిలో స్వాతినక్షత్ర యోగములో వర్షము కురిసిన, ప్రచండ వేగముతో గాలివీచిన, మేఘములతో నీరునిండిన, మెరుపులు మెరిసిన లేక ఆకాశములో అంధకారమావరించిన సూర్య చంద్రులు, నక్షత్రములు కనపడకున్న ఆసంవత్సరము కార్తీకమాసము చివరి వరకు భూమిపై నిరంతరము వర్షము కురియును.

**మాఘేమాసి నిరన్తరం యది భవేత్ ప్రాలేయతోయాగమో**
**వాతా వాన్తి చ ఫాల్గునే జలధరైశ్చైత్రే చ ఛన్నం నభ:**
**వైశాఖే కరకా: పతన్తి సతతం జ్యైష్ఠే ప్రచణ్డాతపా:**
**తావద్వర్షతి వాసతో రవిరసౌ యావత్తులాయాం వ్రజేత్ 42**

మాఘమాసములో సంపూర్ణముగా వర్షము కురిసిన, ఫాల్గుణమాసములో గాలి మేఘములకు తోడైన, చైత్రమాసములో ఆకాశములో మబ్బులు కమ్మిన, వైశాఖ మాసములో వడగండ్లుపడిన, జ్యేష్ఠమాసములో ప్రచండమైన ఎండకాచిన సూర్యుడు తులారాశిలోనికి పోవువరకు ఇంద్రుడు వర్షమును ఆపకుండ కురిపించును.

## 7. ఫాల్గుణ వృష్టి జ్ఞానము

**ఫాల్గుణమాసములో వర్షజ్ఞానము :**

**పఞ్చమ్యాదిషు పఞ్చసు కుమ్భేఽర్కే యదిభవతి రోహిణీ యోగ:**
**అధమతమాధమమధ్యమమహదతిమహోమ్బుసాం నిపాత: 43**

సూర్యుడు కుంభరాశిలో నున్న రోహిణియోగమైన పంచమినుండి ఐదు దినములలో క్రమముగా అధమతమ, అధమ, మధ్యమ,మహత్,అతిమహత్ జలవృష్టి కలుగును. అనగా పంచమినుండి క్రమముగా వర్షము అధికముగా కురియును.

## 8. చైత్రవృష్టి జ్ఞానము

**చైత్రమాసములో వర్షజ్ఞానము :**

**ప్రతిపది మధుమాసే భానువార: (వారే) సితాయాం**
**యది భవతి తదా స్యాచ్చిత్తలా (నిర్జలా) వృష్టిరబ్దే**
**అవిరలపృథుధారాసాన్ద్రవృష్టి ప్రవాహై (ప్రవాహే)**
**ర్ధరణితలమశేషం ప్లావ్యతే సోమవారే 44**

చైత్రమాసపు శుక్లపక్ష పాడ్యమి దినము రవివారమైన మధ్యమవర్షము కురియును.సోమవారమైన నిరంతరము సలాధారవర్షముకురిసి భూమి సంపూర్ణముగా జల మయమగును.

**అవనితనయవారే వారివృష్టిర్న సమ్యగ్**
**బుధగురుభృగుజానా (వారే) శస్యసమ్పత్ప్రమోద:**
**జలనిధిరపి శేషం యాతివారేచ శౌరే**
**భవతి ఖలు ధరిత్రీ ధూలిజాతైరదృశ్యా 45**

చైత్రశుక్లపాడ్యమి మంగళవారమైన ఎక్కువ వర్షము కురవదు. బుధవారము గురువారము శుక్రవారములైన అధికవర్షము కురియును. పంటలు ఆనందమును పొందును. శనివారమైన సముద్రము ఎండిపోయినట్లుగ భూమిపై ధూళివ్యాపించును. చుట్టుప్రక్కలందు కమ్మిన ధూళితో భూమి కనిపించును.

**చైత్రాద్యభాగే చిత్రాయాం భవేచ్చ(భవేచేట్చిత్) చిత్తలాక్షితి:**
**శేషే నీచైర్న వాత్యర్థం క్ష్మామధ్యే బహువర్షిణి 46**

చైత్రమాసపు ప్రథమపక్షములో చిత్తా నక్షత్రము వచ్చిన భూమిపై సామాన్య వర్షము పడును.ద్వితీయపక్షమైన అల్పవర్షము,మధ్యభాగములో అత్యధిక వర్షము కురియును.

**మూలస్యాదౌ యమస్యాన్తే చైత్రే వాయురహర్నిశమ్**
**ఆర్ద్రాదీనిచ ఋక్షాణి వృష్టిహేతోర్వి శోధయేత్ 47**

చైత్రమాసములో మూలా నక్షత్రము ఆదిలో, భరణి నక్షత్రము అంతములో పగలు రాత్రి గాలివీచిన,ఆర్ద్రాది మధ్యనక్షత్రములలో వర్షము కొరకు ఎదురు చూడవలెను.

## 9. వైశాఖ వృష్టి జ్ఞానము

**వైశాఖమాసములో వర్షజ్ఞానము :**

**ప్రవాహయుతనద్యాం తు (చ) దణ్డం న్యస్యజలే నిశి**
**వైశాఖశుక్లప్రతిపద్దిథౌ వృష్టిం నిరూపయేత్ 48**

వైశాఖమాసములో శుక్ల పక్షపాద్యమి రాత్రిలో ప్రవహించుచున్న నదిలో పొడవు కర్రను పాతి వర్షమును తెలిసికొనవలెను.

**ఓం సిద్ధిరితి మన్త్రేణ మన్త్రయిత్వా శతద్వయమ్**
**అఙ్కయిత్వా తు తద్దణ్డ మఙ్కతుల్యే జలే క్షిపేత్ 49**

ఓం సిద్ధి అని ఈమంత్రమును రెండుమార్లు జపించి దండముపై గుర్తునుంచి నదిలో నీరు ఆ గుర్తు వరకుండునట్లు దండమును పాతవలెను.

**ప్రాతరుత్థాయ సహసా తదఙ్కం తు నిరూపయేత్**
**సమం చైవాధికం న్యూనం భవిష్యజ్జల కాంక్షయా 50**

భవిష్యత్తులో జలము యొక్క స్థితి గ్రహించుటకు దండమును పాతిన తర్వాత ఉదయమే నదీతటమునకు వెళ్ళిచూచిన చిహ్నమునకు సమానముగా నున్నదో లేక క్రిందికి పైకి వెళ్ళినదో చూడవలెను.

**గత వత్సరవద్వారి (సమేచసమం) వన్యాచైవ సమేభవేత్**
**హీనే హీనం భవేద్వారి భవేత్ (తథా) వన్యా చ తాదృశీ 51**

సమానముగానున్న క్రిందటి సంవత్సరమువలె వర్షము కురియునని భావించ వలెను. గుర్తుకన్న తక్కువగా నీరున్న వర్షము తక్కువగా కురియునని భావించ వలెను.

**అఙ్కాధిక్యే చ ద్విగుణా వృష్టిర్వన్యా చ జాయతే**
**ఇతి (ఇదం) పరాశరేణోక్తం భవిష్యద్వృష్టి లక్షణమ్ 52**

జలము గుర్తుకన్న పైకి ఉన్న క్రిందటి సంవత్సరముకన్న వర్షము రెట్టింపగునని గ్రహించవలెను. భవిష్యత్తులో వర్ష లక్షణమును పరాశరుడీవిధముగా తెలిపెను.

**సూర్యోదయే (ప్రాతర్దినే) విషువతో జగతాం విపత్తి**
**ర్మధ్యఙ్గతే దినకరే బహుశస్యహాని:**
**అస్తఙ్గతే దినకరే తు తదర్ధశస్యం**
**ఐశ్వర్యభోజమతులం ఖలు చార్ధరాత్రే ( రాత్రౌ) 53**

సూర్యోదయకాలములో మేష సంక్రాంతియైన జగత్తుకు విపత్తుకలుగును. మధ్యాహ్నములో మేష సంక్రాంతియైన పంటలకు చాలానష్టము కులుగును. అర్ధ రాత్రిలో మేష సంక్రాంతి యైన అనంతమైన ఐశ్వర్యము ప్రాప్తించును.

**విశేషము -** సూర్యుడు ప్రతినెలలో ఒక్కొక్కరాశి నుండి వేరొక రాశిలోనికి ప్రవేశించును. పన్నెండు రాశులలో పన్నెండు నెలలుండును. ఆసమయములో సూర్యుడు ఒకరాశి నుండి వేరొకరాశిలోనికి ప్రవేశించు సమయమును

సంక్రాంతి అందురు. మేష సంక్రాంతితో సౌర చైత్రమాసము సమాప్తమై వైశాఖ మాసారంభమగును. ఆ సంక్రాంతి సమయములో జరుగు ఫలితములు తెలుపబడినవి.

**రేఖాత్రయం సముల్లిఖ్య తాభిస్తాశ్చ వివర్ధయేత్**
**త్రిశృఙ్గం సర్వకోణేషు పర్వతం తత్ర దాపయేత్ 54**

మూడురేఖలు ఉత్తరమునుండి దక్షిణమునకుగీచి వాటిని మూడురేఖలలో విభాగించిన తొమ్మిదిభాగములగును. అప్పుడు అన్నిరేఖల కోణములపై త్రికోణాత్మక పర్వతము నిర్మించవలెను.

**ఈశానాది దక్షిణాఙ్కాన్ సంలిఖేదనలాదిత:**
**యేన యేనాజ సంక్రాన్తి స్తేన ప్రావృట్ఫలం భవేత్ 55**

దక్షిణము నుండి ప్రారంభించి ఈశాన్య కోనములలో కృత్తికాది నక్షత్రమును సూచించు అంకెలను వ్రాయవలెను. ఈ విధముగా వ్రాసిన ఏనక్షత్రములలో మేష సంక్రాంతి వచ్చునో ఆ నక్షత్రములలో వర్షము కురియును.

**అతివృష్టి: సముద్రే స్యాదనావృష్టిస్తు పర్వతే**
**పక్షయోశ్చిత్తలా వృష్టి: సువృష్టిస్తీరసఙ్గమే 56**

రోహిణినుండి ఉత్తర నక్షత్రము వరకు,జ్యేష్ఠ నుండి పూర్వాభాద్ర నక్షత్రము వరకు వర్షము అధికముగా కురియును. మిగిలిన కృత్తిక హస్త అనురాధ ఉత్తరాభాద్ర నక్షత్రములలో వర్షముకురవక భూమి ఎండిపోవును. అశ్విని నక్షత్రములో సాధారణ వర్షము కురియును. భరణి చిత్త విశాఖ రేవతి నక్షత్రములలో మంచి వర్షము కురియును.

## 10. జ్యేష్ఠ వృష్టి లక్షణము

**జ్యేష్ఠమాసములో వర్ష లక్షణము :**

**చిత్రా స్వాతీవిశాఖాసు జ్యేష్ఠే మాసి నిరభ్రతా**
**తాస్వేవ శ్రావణే మాసి యదివర్షతి వాసవ:**
**తదా సంవత్సరో ధన్యో బహుశస్య ఫలప్రద: 57**

చిత్త,స్వాతి,విశాఖ నక్షత్రములలో జ్యేష్ఠమాసములో మబ్బులు లేకున్న శ్రావణ మాసములో ఆనక్షత్రములలో వర్షముకురిసిన అది శుభకరమైనదగును. పంటలకు అత్యంత ఉపయోగకరముగానుండును.

**జ్యేష్ఠాదౌ సితపక్షే చ ఆర్ద్రాదిదశ ఋక్షకే**
**సజలా నిర్జలా యాన్తి నిర్జలా: సజలా ఇవ 58**

జ్యేష్ఠమాసములో శుక్లపక్షములో ఆర్ద్రాది పది నక్షత్రములలో (ఆర్ద్ర,పునర్వసు, పుష్యమి, ఆశ్లేష,మఖ,పుబ్బ,ఉత్తర,హస్త,చిత్త,స్వాతి) వర్షము కురిసిన జలముండు స్థలము నిర్జలమగును. ఎండిపోవును. జలములేనిస్థలము జలముతో నిండి పోవును.

## 11. ఆషాఢ వృష్టి లక్షణము

**ఆషాఢమాసములో వర్ష లక్షణము :**

**ఆషాఢ్యాం పౌర్ణమాస్యాం సురపతికకుభో వాతి వాత: సువృష్టి:**
**శస్యధ్వంసం ప్రకుర్యాద్దహనదిశిగతో మన్దవృష్టిర్యమేన**
**నైరుత్యాం శస్యహానిర్వరుణదిశి జలం వాయునా వాయుకోప:**
**కౌవేర్యాం శస్యపూర్ణాం ప్రథయతి నియతం మేదినీం శమ్భునా చ 59**

ఆషాఢమాసపు పూర్ణిమ దినమున పూర్వదిశలో వాయువు వీచిన సువృష్టి కలుగును. ఆగ్నేయము, దక్షిణము, నైర్బతి, పశ్చిమము, వాయవ్యము, ఉత్తరము, ఈశాన్యములలో గాలివీచిన భుమిపై క్రమముగా పంటకు హాని, మందవృష్టి, పంటకు హాని, జలవృష్టి, వాయుప్రకోపము, పంటలకు సమృద్ధి కలుగును.

**ఆషాఢస్య సితే పక్షే నవమ్యాం యది వర్షతి**
**వర్షత్యేవ తదా దేవస్త్రా వృష్టౌ కృతో జలమ్ 60**

ఆషాఢమాసపు శుక్లపక్ష నవమి తిథిలో వర్షము కురిసిన ఆ సంవత్సరములో సంపూర్ణముగా వర్షము కురియును. ఆ తిథిలో వర్షము కురవకున్న జలమెక్కడ దొరుకదు.

**శుక్లాషాఢ్యాం నవమ్యాముదయగిరీతటీ నిర్మలత్వం ప్రయాతి**
**స్వీయం కాయం విధత్తే ఖరతనుకిరణే రవిర్గమ్యమానేఽస్తశైలే 61**

ఆషాఢ శుక్లపక్ష నవమికి ఉదయ గిరితటము నిర్మలముగానున్న సూర్యుడు తనకిరణములతో మండలాకారముగా చేసిన,అస్తాచలమునకు వెళ్ళు సూర్యుడు మబ్బులతో మూయబడిన సూర్యుడు తులారాశిలోనికి వెళ్ళు వరకు వర్షము కురియును.

## 12. శ్రావణవృష్టి లక్షణము

**శ్రావణమాసమ వర్ష లక్షణము :**

**రోహిణ్యాం శ్రావణే మాసి యది వర్షతి వాసవ:**
**తదా వృష్టిర్భవేత్తావత్ యావన్నోత్తిష్ఠతే హరి: 62**

శ్రావణమాసములో రోహిణి నక్షత్రములో వర్షము కురిసిన అది విష్ణువు శయనము నుండి లేచు వరకు కురియును. అనగా కార్తీక శుక్లపక్ష ఏకాదశి వరకు కురియునని భావము. విష్ణువు కార్తీకమాస శుక్లపక్ష ఏకాదశిలో శయనము నుండి లేచును.

**కర్కటే రోహిణీఋక్షే యది వృష్టిర్న జాయతే**
**తదా పరాశర: ప్రాహ హా హా లోకస్యకాగతి: 63**

సూర్యుడు కర్కాటకరాశిలో నున్నపుడు రోహిణి నక్షత్రములో వర్షము కురవకున్న అటువంటి పరిస్థితిలో మనుష్యునికి ఎటువంటి గతి ఏర్పడునోనని మహర్షి దు:ఖమును ప్రకటించును.

**శ్రావణే మాసి రోహిణ్యాం న భవేద్వర్షణం యది**

**విఫలారమ్భ సంక్లేశాస్తదా స్యు: కృషివృత్తయ: 64**

శ్రావణమాసములో రోహిణి నక్షత్రములో వ్యవసాయదారులకు కృషికర్మ జరుగని యెడల చాలాకష్టము కలుగును.

## 13. సద్యోవృష్టి జ్ఞానము

**వెంటనే కురిసే వర్ష లక్షణము :**

**జలస్థో జలహస్తో వా నికటేఽథ జలస్యవా**

**స్రష్టా పృచ్ఛతి సృష్ట్యర్థం వృష్టి: సంజాయతేఽచిరాత్ 65**

జలము మధ్యలో లేక దగ్గరగా నీటితుంపరలు పడిన సృష్టిని రక్షించుటకు వెంటనే వర్షము కురియునని బ్రహ్మ తెలిపెను.

**ఉత్తిష్ఠత్యణ్డమాదాయ యదాచైవ పిపీలికా**

**భేక: శబ్దాయ తేఽకస్మాత్ తదా వృష్టిర్భచేద్ధ్రువమ్ 66**

చీమలు తమ గుడ్లను తీసికొని పుట్టలనుండి బయటకు వచ్చిన కప్పలు బెకబెకలాడిన తప్పక వర్షము కురియును.

**విడాలా నకులా: సర్పాయేచాన్యేవా విలేశయా:**

**ధావన్తి శలభా మత్తా: సద్యోవృష్టిర్భవేత్ ధృవమ్ 67**

పిల్లి, ముంగిస, పాము, బొరియలలో నుండు మిగిలిన జంతువులు భయపడుతు పరుగెత్తుచున్న నిశ్చయముగా వెంటనే వర్షము కురియును.

**కుర్విన్తి బాలకామార్గే ధూలిభి: సేతుబన్ధనమ్**

**మయూరశ్చైవ నృత్యన్తి సద్యోవృష్టిర్భవేత్ ధ్రువమ్ 68**

పిల్లలు ఆడుతు పాడుతున్నపుడు దారిలో ధూళి నిండినపుదు, నెమలి నృత్యము చేసినపుడు వెంటనే వర్షము పడును.

**ఆఘూతవాతదుష్టానాం నృణామజ్గే వృథా యది**

**వృక్షాగ్రరోహణం చాహే సద్యోవర్షణలక్షణమ్ 69**

దూషితమైన వాయువు వలన జనుల శరీరముపై దురద కలిగిన, పాములు చెట్లుపైకి ఎక్కుతున్నపుడు తత్కాలములో వర్షము పడును.

**పక్షయో: శోషణం రౌద్రే ఖగానామమ్బు చారిణామ్**

**ఝిఙ్ఞీరవస్తథాకాశే సద్యో వర్షణలక్షణమ్ 70**

జలచర పక్షులు తమరెక్కలను ఎండలో ఆరబెట్టుకొన్నట్లు కనపడిన ఆకాశము లో ఉరుముల ధ్వని వినపడిన వెంటనే వర్షము కురియును.

## 14. గ్రహ సంచారే వృష్టి లక్షణమ్

**గ్రహచలనములో వర్ష లక్షణము :**

**చలత్యఙ్గారకే వృష్టిర్ధ్రువా వృష్టి: శనైశ్చరే**
**వారిపూర్ణాం మహీం కృత్వా పశ్చాత్ సంవరతే గురు: 71**

కుజుడు,శని ఒకేరాశిలో నుండి వేరొక రాశిలోనికి సంక్రమణము చేయునపుడు వర్షము తప్పక కురియును. గురు గ్రహమైన వర్షములో భూమిని నింపి వేరొకరాశిలోనికి సంచారము చేయును.

**గ్రహాణాముదయే చాస్తే తథా వక్రాతిచారయో:**
**ప్రాయో వర్షన్తి హి ఘనా నృపాణాముద్యమేషుచ 72**

గ్రహముల ఉదయము అస్తమయములలో, గ్రహముల వక్ర అతిచార స్థితులలో రాజులుద్యమించినపుడు తరచుగా మేఘములు వర్షించును.

**చిత్రామధ్యగతే జీవే భిన్నభాణ్డమివస్రవేత్**
**తత: స్వాతిం సమాసాద్య మహామేఘాన్ విముఇ్చతి 73**

గురుగ్రహము చిత్తా నక్షత్రపు మధ్యలోనున్న విరిగిన పాత్రలోని నీటితో సమానముగా వర్షము కురియును. తర్వాత స్వాతి నక్షత్రము దగ్గరకు వచ్చిన అధిక వర్షము కురియును.

**పుష్యేణోపచితాన్ మేఘాన్ స్వాతిరేకా వ్యపోహ్యతి**
**శ్రవణే జనితం వర్షం రేవత్యేకా విముఇ్చతి 74**

పుష్యమి నక్షత్రములో జలముతో నిండిన మేఘము స్వాతి నక్షత్రములో కురియును. ఇదే విధముగా శ్రవణా నక్షత్రములో పుట్టిన మేఘము రేవతీ నక్షత్రములో కురియును.

## 15. అనావృష్టి లక్షణము

**ధ్రువే చ వైష్ణవే హస్తే మూలే శక్రే చరన్ కుజ:**
**సద్య: కరోత్యనావృష్టిం కృత్తికాసు మఘాసు చ 75**

కుజుడు ధ్రువ (ఉత్తర,ఉత్తరాషాఢ,ఉత్తరాభాద్ర,రోహిణి) నక్షత్రములలో శ్రవణ, హస్త,మూల,జ్యేష్ఠ,కృత్తిక,మఘ నక్షత్రములలోనున్న అనావృష్టి కలుగును. అనగా వర్షము కురవదు.

**కుజపృష్ఠగతో భాను: సముద్రమపి శోషయేత్**
**స ఏవ విపరీతస్తు పర్వతానపి ప్లావయేత్ 76**

సూర్యుడు కుజగ్రహమునకు వెనుకవైపుననున్న సముద్రము కూడ ఎండిపోవును. అనగా వర్షము లేకుండా ఉండును. దీనికి వ్యతిరేకమైన అనగా సూర్యుడు కుజ గ్రహమునకు ముందు వైపున ఉన్న పర్వతములు కూడ వర్షముతో మునిగి పోవును.

**సద్యో నికృన్తయేద్ వృష్టిం చిత్రామధ్యగతో భృగు:**
**అఙ్గారకో యదా సింహే తదాఙ్గరమయీ మహీ 77**
**స ఏవ రవిణా యుక్త: సముద్రమపి శోషయేత్ 78**

చిత్తా నక్షత్రము మధ్యలో శుక్రుడున్న వెంటనే వర్షము నాపును. కుజుడు సింహములో నున్న వర్షము కురవదు. కుజడు రవితో కూడియున్న సముద్రము కూడ ఎండిపోవును.

## 16. కృష్య వేక్షణము

**పొలముచూచే పద్ధతి :**

**ఫలత్యవేక్షితా స్వర్ణం దైన్యం సైవానవేక్షితా**
**కృషి: కృషిపురాణజ్ఞ ఇత్యువాచ పరాశరా: 79**

కృషిపురాణజ్ఞాతయైన పరాశరుడు ఈ విధముగా తెలిపెను. పొలము తనను స్వయముగా చూచుకొనురైతుకు బంగారమునిచ్చును.సరియైన విధముగా చూడని యెడల దరిద్రము నిచ్చును.

**అథ చాన్యేమునయ:**

**ఇతర మునుల వచనము :**

**పితురన్త:పురం దద్యాన్మాతుదద్యాన్మహానసమ్**
**గోషు చాత్మసమం దద్యాత్ స్వయమేవ కృషిం వ్రజేత్ 80**

తండ్రిని అంత:పురమునకు పంపవలెను. తల్లిని వంటగదికి పంపవలెను. తనతో సమానమైనవారికి గోవులను చూచే బాధ్యత నివ్వవలెను. తాను స్వయముగా పొలము పనిలో నుండవలెను.

**కృషిర్గావో వణిగ్విద్యా స్త్రియో రాజకులాని చ**
**క్షణేనైకేన సీదన్తి ముహూర్తమనవేక్షణాత్ 81**

పొలము,ఆవులు,వ్యాపారము, స్త్రీలు, రాజకులము వీటిని చూచుటలో కొంచెముకూడ అజాగ్రత్త వహించిన క్షణములో మొత్తమంతా నాశనమగును.

**సమర్థేన కృషి: కార్యా లోకానాం హితకామ్యయా**
**అసమర్థో హి కృషకో భిక్షాం ప్రాప్నోతి మానవ: 82**

లోకహితముకోరు సమర్థమైన వ్యక్తి పొలమునకు వెళ్ళవలెను. లేనియెడల వ్యవసాయదారుడు భిక్షగాడగును.

**గోహిత: క్షేత్రగామీ చ కాలజ్ఞో బీజ తత్పర:**
**వితన్ద్ర: సర్వశస్యాఢ్య: కృషకో నావసీదతి 83**

గోవులకు సేవచేయువాడు,ఎప్పుడు పొలమునకువెళ్ళువాడు,కృషి సమయమును తెలిసినవాడు,ఉత్తమమైన బీజములకు రక్షణ కలిగించువాడు, పనిలో ఆలస్యము చేయనివాడైన వ్యవసాయదారుడు పండిన పంటతో సమృద్ధుడగును. అతడెప్పుడు దు:ఖమును పొందడు.

## 17. వాహన విధానము

**వాహన సంబంధ నియమము :**

**కృషించ తాదృశీం కుర్యాద్యథా వాహాన్న పీడయేత్**
**వాహపీడార్జితమ్ శస్యం గర్హితం సర్వకర్మసు 84**

పశువులకు బాధకలగకుండ పొలమును దున్నవలెను. పశువులను హింసించి సంపాదించిన ధాన్యము అన్నికార్యములలో హీనమైనదిగా తెలుపబడెను.

**వాహపీడార్జితం శస్యం ఫలితం చ చతుర్గుణమ్**
**వాహని: శ్వాసవాతేన తద్ద్రుతం చ వినశ్యతి 85**

పశువుకు బాధను కలిగించి సంపాదించిన పంట నాలుగురెట్లు అయినప్పటికి పశువుల శాపము వలన అది వెంటనే నష్టమును పొందును.

**గుడకైర్యవసైర్ధూమైస్తథాన్యైరపి పోషణై:**
**వాహా: క్వచిన్న సీదన్తి సాయం ప్రాతశ్చ చారణాత్ 86**

బెల్లము,యవలు, గోధుమలు, అన్యపోషక పదార్థములు తినిపించుట వలన, ఉదయము,సాయంకాలము బయటతిప్పుటవలన పశువులు ఎల్లప్పుడు దు:ఖము ను పొందవు.

**గోశాలా సుదృఢా యస్య శుచిర్గోమయ వర్జితా**
**తస్య వాహా వివర్ధన్తే పోషణైరపి వర్జితా: 87**

గోశాల బలముగా నిర్మించవలెను. శుభ్రముగా నుంచవలెను. పేడ లేకుండ శుభ్రముగానున్న పశువులు బలముగా నుండి ఆహారము తినకున్నను వృద్ధి పొందును.

**గోశకృన్మూత్ర లిప్తాఙ్గా వాహాయత్ర దినే దినే**
**ని: సరన్తి గవాం స్థానాత్ తత్ర కిం పోషణాదిభి: 88**

పశువులశాలలో పశువుల పేడ మూత్రములతో మలినముగానున్నపుడు పుష్టికరమైన ఆహారము నిచ్చినను ఫలితముండదు.

**పఞ్చపదాతు గోశాలా గవాం వృద్ధికరీ స్మృతా**
**సింహగవే కృతా సైవ గోనాశం కురుతే ధ్రువమ్ 89**

గోశాలపంచపాదములదైన గోవులకు వృద్ధి జరుగును. సింహరాశిలో సూర్యుడున్నప్పుడు నిర్మించిన గోశాల గోవులను నాశనము చేయును. ఆగోశా లలో క్రిములు అధికముగా వ్యాప్తి చెందును.

**కాంస్యం కాంస్యోదకం చైవ తప్తమణ్డం ఝషోదకమ్**
**కార్పాసశోధనం చైవ గోస్థానే గోవినాశకృత్ 90**

కంచుగిన్నెలు కంచుగిన్నెలో నీరు, వేడి గంజి, చేపలు కడిగిన నీరు, దూదితో కూడిన చెత్తను గోశాలలో నుంచిన గోవులకు నాశకారియగును.

**సంమార్జనీ చ ముసలముచ్ఛిష్టం గోనికేతనే**